## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:76 | శుక్రవారం అక్టోబరు 10 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు - ఈసీ కీలక వ్యాఖ్యలు



2లో

### డిజిటల్ ఐడీ దిశగా యూకే.. మన ఆధార్‌పై కీర్ స్టార్మర్ మనసు



2లో

# ట్రంప్ పీస్ ప్లాన్‌పై సంతకాలు.. ఎక్స్ వేదికగా మోదీ పోస్ట్




- హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు.
- ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుంది.
- సోమవారం బందీలు విడుదల కావొచ్చని ట్రంప్ చెప్పారు.

గాజా లో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్‌మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. పేజి 2లో ▶

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు..
# కర్ణాటక కీలక నిర్ణయం

మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటీ కంపెనీలు, ఇతర ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది. పేజి 2లో ▶



# బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే 'స్థానిక' ఎన్నికలకు వెళ్తాం: కాంగ్రెస్



బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. పేజి 2లో ▶

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతాం



2లో

## హైదరాబాద్‌లో 220 కిలోల ఎఫిడ్రిన్ పట్టివేత



ప్రతీకాత్మక చిత్రం

2లో




## బీసీ రిజర్వేషన్లు..
### తెలంగాణ హైకోర్టు షాక్..

తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో నేడు వాడీవేడి వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించి షాక్ ఇచ్చింది.

మిగతాది 2లో

# మార్కెట్ కమిటీల్లో సదుపాయాలకు మాస్టర్ ప్లాన్

రైతుసేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించండి
భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు
రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీకరించండి
రైతుకు ధర దక్కాలి.. వినియోగదారునికి ధర తగ్గాలి
వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



మిగతాది 2లో

## హైకోర్టు ఎదుట బీసీ సంఘాల ఆందోళన..

బీసీల నోటికాడ ముద్ద లాక్కున్నారు




## సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్



రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. పేజి 2లో ▶

# సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

మొదటిపేజీ తరువాయి

ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసలు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే

## 'స్థానిక' ఎన్నికలకు వెళ్తాం: కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు."రిజర్వేషన్లపై మాకు సంకల్పబలం ఉంది. అందుకే ఇక్కడివరకు చేరుకున్నాం. స్థానిక సంస్థల ఎన్నికలపై కొందరు కోర్టుకు వెళ్లారు. 2018లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన చట్టం ఇప్పుడు ఓబీసీలకు ఉరితాడుగా మారింది. ఓబీసీలకు మేలు చేద్దామన్న ఆలోచన ఆ పార్టీకి లేదు. మా ప్రభుత్వంపై లేనిపోని అభాండాలు వేస్తున్నారు. మీ అబద్ధాలు నమ్మేందుకు బీసీలు, సంఘాల నేతలు అమాయకులు కాదు. ఏం లెక్కలున్నాయో చెప్పాలని అడిగారు కనుకే కులగణన చేశాం. జీవో ఇచ్చేసి ఎన్నికలకు వెళ్తే దాన్ని కొట్టేసేవారు. అందుకే శాస్త్రీయంగా కులగణన చేపట్టి బిల్లు పాస్ చేశాం. లక్షమందికిపైగా ఉద్యోగులను పంపి వివరాలు సేకరించాం.

క్యాబినెట్‌లో, అసెంబ్లీలో తీర్మానం చేశాం. ఆ రోజు బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతికి పంపారు. అక్కడ పెండింగ్‌లో ఉంది. ఆ బిల్లును ఆపిందెవరో కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం చెప్పాలి. ఎవరికి చిత్తశుద్ధి ఉందో.. ఎవరికి లేదో ప్రజలు ఆలోచించాలి. బీసీల బిల్లును భాజపా, భారాస కలిసి అడ్డుకుంటున్నాయి. ఈ నేతల వైఖరి చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. కుట్రలు, కుతంత్రాలు చేస్తుందెవరో అందరికీ తెలుసు. రిజర్వేషన్లకు పరిమితి పెట్టింది భారాస.. బిల్లు ఆపింది భాజపా. ఈ పార్టీల నేతలను ఓబీసీలు ఎప్పటికీ క్షమించరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు రాజకీయంగా, కోర్టులో పోరాడతాం" అని నేతలు మాట్లాడారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు.

"హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం. సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం" అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధిస్తుందనుకోలేదని, ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో వాదనలు బలంగా వినిపించామని, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నిధులు రావడం లేదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. భారత రాష్ట్ర సమితి, భాజపా.. హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో చెప్పాలన్నారు.

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు..

# కర్ణాటక కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

"శ్రామిక మహిళల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం . నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు మానసిక, శారీరక సౌకర్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఈ నిర్ణయం ఉద్యోగినులకు ఎంతగానో ఉపకరించనుంది. ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్నాయి. అందుకే ఇక్కడా ఆ సెలవును ఇవ్వాలనుకున్నాం" అని క్యాబినెట్ సమావేశం అనంతరం న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వెల్లడించారు.

క్యాబినెట్ మంత్రులకు సీఎం సిద్ధూ డిన్నర్.. 'బిగ్ ఛేంజ్' రానుందా..?

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మహిళా హక్కుల కార్యకర్త బృందా అడిగె స్వాగతించారు. మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదం చేస్తాయని హర్షం వ్యక్తంచేశారు. అయితే అసంఘటిత రంగంలో సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఇప్పటికే బిహార్, ఒడిశా, కేరళ, సిక్కిం రాష్ట్రాలు ఈ నెలసరి సెలవును అమలు చేస్తున్నాయి. అలాగే జొమాటో, స్విగ్గీ, ఎల్ అండ్ టీ, గోజూప్ వంటి సంస్థలు వేతనంతో కూడిన ఈ సెలవును ఇస్తున్నాయి

# హైదరాబాద్‌లో

## 220 కిలోల ఎఫిడ్రిన్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో పోలీసులు భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను పట్టుకున్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దేశీయంగా రూ.10 కోట్లు ఉంటుందన్నారు. నగరంలోని ఓ రసాయన పరిశ్రమలో తయారు చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం స్వాధీనం చేసుకున్నారు.

# బీసీ రిజర్వేషన్లు..

# తెలంగాణ హైకోర్టు షాక్..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఇవాళ (గురువారం) బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిన్న పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది.

బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు.

## హైకోర్టు ఎదుట బీసీ సంఘాల ఆందోళన..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..

బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు.

# ట్రంప్ పీస్ ప్లాన్‌పై సంతకాలు..

# ఎక్స్ వేదికగా మోదీ పోస్ట్

మొదటిపేజీ తరువాయి

బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. "గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుంది" అని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది.

శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా (%=బం౦౦ఖు%) స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది.

**పీస్ ప్రెసిడెంట్..**

ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక ఫైల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు (2025 %చీశీఎవశ్రీ ౯ాముఎవ౯ాతీఱఓవ%). నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు - ఈసీ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణఅంశంపై సుప్రీం కోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు ఈసీ ప్రయత్నాలకు సహకరించకుండా.. తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది.

బిహార్‌లో ఎస్ఐఆర్‌పై దాఖలైన పలు పిటిషన్లపై గురువారం వాదనలు కొనసాగాయి. అంతకుముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి, తుది జాబితాలో తొలగించిన 3.36లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలని సుప్రీం పేర్కొంది. వీటిని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీల ధర్మాసనం.. ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. ఇందుకోసం పారా లీగల్ వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని బిహార్ లీగల్ సర్వీసెస్ ఛైర్‌పర్సన్‌ను ఆదేశించింది.

బిహార్ ఎస్ఐఆర్‌కు సంబంధించి పలువురు పిటిషనర్లు వాదనలు వినిపించారు. దాదాపు 10శాతం ఓటర్లు తమ హక్కును కోల్పోయారని సామాజిక వేత్త యోగేంద్ర యాదవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు చేరగా.. వారి నుంచి నిర్దేశిత ధ్రువీకరణ పత్రాల్లో ఒక్కటి కూడా తీసుకోలేదని ఆరోపించారు. వీటికితోడు లక్షలాది మహిళా ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని, లక్షల కుటుంబాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉండటం కూడా పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. ఎన్నికల సంఘాన్ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్‌ను దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, బిహార్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారని, ఇప్పటికైనా మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. అధికారులకు వాళ్లు ఏం చేస్తున్నారో అనే విషయం తెలుసునని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

# డిజిటల్ ఐడీ దిశగా యూకే.. మన ఆధార్‌పై కీర్ స్టార్మర్ మనసు

మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ డేటాబేస్ విప్లవంగా మన 'ఆధార్' గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. అందుకే యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కూడా దీనిపై ఆసక్తి పెంచుకున్నారు. తమ దేశంలో ప్రవేశపెట్టబోయే డిజిటల్ ఐడీ వ్యవస్థ కోసం మన 'ఆధార్'ను అధ్యయనం చేస్తున్నారు. ఇందుకోసం ఆధార్ రూపకర్త నందన్ నీలేకనితోనూ సమావేశమయ్యారు.

యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. బుధవారం ముంబయి చేరుకున్న ఆయన.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనితో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని స్టార్మర్ అధికార ప్రతినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు. అయితే, ఇన్ఫోసిస్‌తో వాణిజ్య ఒప్పందం కోసం ఈ భేటీ జరగలేదని స్పష్టం చేశారు. ఆధార్ వ్యవస్థ పనితీరు, ఇతర వివరాల గురించి తెలుసుకునేందుకు నీలేకనితో సమావేశమైనట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి తమ డిజిటల్ ఐడీ ప్రణాళికల్లో బయోమెట్రిక్ డేటా అంశం లేదని తెలిపారు.

మూడో ఆర్థికశక్తి దిశగా భారత్.. ట్రంప్ 'డెడ్ ఎకానమీ'కి యూకే ప్రధాని కౌంటర్ అక్రమ వలసదారులను అరికట్టేందుకు యూకేలో డిజిటల్ ఐడీలను ప్రవేశపెట్టనున్నట్లు గత నెల స్టార్మర్ వెల్లడించారు. స్మార్ట్‌ఫోన్‌లో ఉండే ఈ డిజిటల్ ఐడీ సాయంతో యూకే పౌరులు ఆరోగ్య సంరక్షణ, సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సేవలను సులభంగా పొందొచ్చని తెలిపారు. ఒకవేళ ఈ డిజిటల్ ఐడీ కార్డు లేకపోతే యూకేలో పని చేసేందుకు అర్హత లేనట్లేనని వెల్లడించారు. మరోవైపు భారత్ పర్యటనకు వచ్చే ముందు కూడా స్టార్మర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "భారత్‌లో ఆధార్ ఐడీ వ్యవస్థ భారీ విజయం సాధించింది. అందుకే మా పర్యటనలో దీన్నీ అజెండాగా పెట్టుకున్నాం. నా సమావేశాల్లో ఆధార్‌కు సంబంధించి కూడా ఓ భేటీ ఉంటుంది" అని తెలిపారు.

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత నుంచి బ్రిటన్‌లో గుర్తింపు కార్డులు తప్పనిసరి కాదంటూ నిర్ణయం తీసుకున్నారు. వాటి వల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతుందని, ప్రైవేటు సమాచారం ప్రమాదంలో పడుతుందని పౌర హక్కుల కార్యకర్తలు ఆరోపించడంతో నాడు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత టోనీ బ్లెయర్ ప్రధానిగా ఉన్న సమయంలో బయోమెట్రిక్ ఆధారిత ఐడీకార్డులను తీసుకొచ్చేందుకు ప్రయత్నించినా.. విపక్షాలు, ప్రజల నుంచి వ్యతిరేక రావడంతో ఆ ఆలోచనను విరమించుకున్నారు. ఇప్పుడు వలసల కట్టడిపై చర్యలు చేపట్టిన కీర్ స్టార్మర్ ప్రభుత్వం 'డిజిటల్ ఐడీ' ప్రణాళికలు మొదలుపెట్టింది.

ఇక, భారత ప్రభుత్వం 2009 జూన్ 25న భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ)ని ఏర్పాటుచేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకనీని క్యాబినెట్ మంత్రి హోదాతో దానికి ఛైర్మన్‌గా నియమించింది. 2010 సెప్టెంబర్ 29న మహారాష్ట్రలోని ఒక గ్రామంలో తొలి ఆధార్ కార్డు జారీచేశారు.

# మార్కెట్ కమిటీల్లో సదుపాయాలకు మాస్టర్ ప్లాన్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై కూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి... వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి." అని సీఎం ఆదేశించారు.

### ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన

"రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

● బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 9**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని , కేవలం కోర్టుల్లో హడావిడి



చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామా తలపించిందని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్ కు లేదని , పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

# మహేంద్ర హోమ్ లోన్ ఫైనాన్స్ అరాచకం

● బాధితుడు ఆత్మహత్యాయత్నం

**జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్ 9**

గౌడిశాల గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన గిన్నారపు దుర్గయ్య వయస్సు 47 సంవత్సరాలు గల వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకొని స్థానిక హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతు చికిత్స పొందుతున్నాడు. తన భార్య లక్ష్మి చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి... మహేంద్ర హోమ్ లోన్ ఫైనాన్స్ హుస్నాబాద్ బ్రాంచ్ కి మేము ఇంటిని తాకట్టు పెట్టి లక్షా ఇరవై వేల రూపాయలు(1,20,000) తీసుకున్న డబ్బులు వాస్తవం కానీ నెలనెలా తిరిగి డబ్బులు చెల్లించినా చెల్లించలేదనే నెపంతో గత కొన్ని రోజులుగా నలుగురు వ్యక్తులు టూ వీలర్ పై ,ఫోర్ వీలర్ పై మేము మహేంద్ర హోమ్ లోన్ ఫైనాన్స్ రికవరీ



ఏజెంట్లమని చెప్పి నా భర్త ఇంటి దగ్గర లేని సమయంలో మా ఇంటికి వచ్చి నన్ను నా భర్తను నానా రకాలుగా బూతులు తిడుతూ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు .ఈ విషయాన్ని నా భర్త సాయంత్రం ఇంటికి వచ్చినాక ఆయన వారు మాట్లాడిన మాటలకు మనస్థాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు. ఆ తర్వాత హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ కు అంబులెన్స్ సహాయంతో తీసుకుని వెళ్ళాము నాకు ఒక కూతురు కలదు. నా భర్త ఆటో నడుపుతూ నేను కూలి పనికి పోయి కాయ కష్టం చేసుకుని బ్రతుకుతున్నాం.ఇంతకుముందు వచ్చిన గూళ్ల భాస్కర్ అనే ఏజెంట్ కు చెల్లించినాము అని తెలుపగా కొత్తగా వచ్చిన ఏజెంట్లు తను మా సంస్థకు ఇవ్వలేదని మీరేం చేస్తారో మాకు తెలువది మాకు ఇప్పుడు మీరు ఎలాగైనా చెల్లించాలని వేధించడంతో అది విన్న నా గుండె పగిలినట్లు అయింది. ఈ విషయాన్ని నా భర్త సాయంత్రం ఇంటికి వచ్చినంక తెలపడంతో తను ఏం చేయాలో తోచని స్థితిలో నా భర్త ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు అని అతని భార్య వాపోయింది.

# హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న కొత్తగా ఎన్నికైన హుజూర్నగర్ మండలం ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యవర్గం

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్**

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య తీవ్రంగా ఆరోపించారు. గురువారం హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి సంఘ అధ్యక్షులు చెన్న సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ఇలాంటి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యతిరేక ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒకటో తారీఖున వేతనాలు తప్ప ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని విమర్శించారు. హెల్త్ కార్డు అమలుపై విధి విధానాలను రూపొందించడంలో కూడా ప్రభుత్వం నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. రావలసిన డిఏలు పిఆర్సి గురించి మాట్లాడే అవకాశం కూడా ఈ ప్రభుత్వం దగ్గర లేదన్నారు. ఎంతో ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే తీవ్ర నిరాశ ఎదురైందే తప్ప



పెన్షనర్లకు ఎలాంటి లాభం చేకూరలేదని అన్నారు. ఇటీవల జేఏసీ పునరుద్ధరణ జరిగినప్పటికీ ఉద్యోగులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. కాగా సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 11 మండలాలకు కార్యవర్గాలు ఏర్పడినట్లు తెలిపారు. అన్ని మండలాలకు పక్కా భవనాలు ఏర్పడ్డాయి అన్నారు. ఈ నెల చివరి కల్లా జిల్లా కార్యవర్గం కూడా ఏర్పడుతుందన్నారు. నియమావళిని అనుసరించే అన్నిచోట్ల ఎన్నికలు జరుగుతున్నట్లు సీతారామయ్య వెల్లడించారు. మండల కార్యవర్గాలు ఆదర్శంగా పనిచేసి సభ్యులకు సేవలు అందించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా కార్యదర్శులు సమర్పిస్తున్న నివేదికలు సమగ్రంగా ఉండాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సుదర్శన్ రెడ్డి ,రాంబాబు, సంఘ నాయకులు హమీద్ ఖాన్, వీరారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, అంకతి అప్పయ్య, మొహినుద్దీన్, రఘు, జూలకంటి నర్సిరెడ్డి, చంద్రశేఖర్, ధర్మోరి వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎన్ రాజు, కెవిఎన్ మూర్తి, జక్కుల వెంకటేశ్వర్లు, వేనేపల్లి శ్రీను. నాగయ్య తదితరులు పాల్గొన్నారు. హుజూర్నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘానికి 2025బి2028 మూడు సంవత్సరాల గాను నూతన కార్యవర్గం ఏర్పడింది. అధ్యక్షులుగా చెన్న సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల వీరారెడ్డి, కోశాధికారిగా అల్వాల చంద్రయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం ఎస్ ఎన్ రాజు, ఉపాధ్యక్షులుగా రేపాకుల కోటయ్య, శంభుని రాధా దుర్గ, సహాయ కార్యదర్శిగా పొరుపల్లి చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎల్ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా ధర్మోరి వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్లుగా కేవీఎన్ మూర్తి, ఇందిరాల వెంకటేశ్వర్లు, ఎస్ లలిత, కార్యవర్గ సభ్యులుగా మరో 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సంఘం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, నడిగూడెం మండల అధ్యక్షులు ఖలీల్ లు వ్యవహరించారు.

# మనస్థాపంతో యువకుడు మృతి

● జార?ండ్ లో విధులు నిర్వహిస్తున్న సి ఆర్ పి ఎఫ్ జవాన్

**జనసముద్రం న్యూస్ , హుజురాబాద్ అక్టోబర్ 9**

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాను పెరమండ్ల రాజ్ కుమార్ (38) ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే రాజ్ కుమార్ జార?ండ్ రాష్ట్రంలో సిఆర్పిఎఫ్ లో ఉద్యోగం చేస్తూ, ఇటీవల దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వచ్చాడు.గత



రెండు రోజులుగా మౌనంగా ఉంటూ మానసిక ఆందోళనకు లోనైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు. బుధవారం సాయంత్రం సుమారు ఐదు నుంచి ఆరు గంటల మధ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో, ముందుగానే కొనుగోలు చేసిన నైలాన్ తాడుతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని జీవితం ముగించుకున్నాడు. సమయానికి ఇంట్లో అతని భార్య, రెండేళ్ల కుమార్తె పుట్టింటికి వెళ్లి ఉండటం గమనార్హం. అయితే భార్య భర్తల మధ్య తలెత్తిన విభేదాలతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఈ ఘటనపై రాజ్ కుమార్ తండ్రి బిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సీనియర్ జర్నలిస్టు నారాయణకు మెట్ పల్లి లోని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి బిల్లులో రాయితీ కలిగిన హెల్త్ కార్డు అందించిన

● మెట్ పల్లి ప్రెస్ క్లబ్( ఐజేయు) సభ్యులు

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మెట్ పల్లి అక్టోబర్ 9**

కోరుట్లలోని 6 వార్డు ఎకిన్ పూర్ చెందిన సీనియర్ జర్నలిస్టు గోరు మంతుల నారాయణకు. మెట్ పల్లి లోని కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రిలో. బిల్లులో రాయితీ కలిగిన కలిగిన హెల్త్ కార్డును. గురువారంటీయూడబ్ల్యూజే( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా.అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నారాయణకు గత నెలలో ఆర్థిక సాయం అందించినట్లు. ఇప్పుడు ఆయనకు పట్టణంలోని ఓ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి చెందిన బిల్లులో రాయితీగల హెల్త్ కార్డును అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, సహాయ కార్యదర్శి పింజారి శివ, ఈసీ మెంబర్ కుర్ర రాజేందర్ లు తదితరులున్నారు.



# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (అక్టోబర్ 9)**

రాజన్న సిరిసిల్ల జిల్లా శాంతినగర్ కు చెందిన వద్లూరి రచన అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు





GOVERNMENT OF TELANGANA
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10853/CMRF-LOC/2025, Dated:09-10-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:08-10-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of CHATHANI SATHAVVA, W/O MALLAREDDY, H.NO.8-76, GOLLAPALLE, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo ANY OTHER LIFE THREATENING CONDITION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
CHATHANI SATHAVVA,
W/O MALLAREDDY,
H.NO.8-76, GOLLAPALLE, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కలిసి కట్టుగా పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ సభ్యుల సభ.

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (అక్టోబర్ 9 )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని గార్డెన్ లో పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ఇట్టి కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ చైర్మన్ శీలం జనాభాయ్, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు.మండలం లోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఖైదీలు తమ హక్కులను వినియోగించుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జైలులో న్యాయ సహాయ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రం ద్వారా అందే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిలు నేరస్తులు కారని, వారి నేరం రుజువైన తర్వాత మాత్రమే వారిని నేరస్తులుగా పరిగణిస్తారన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఇటీవల రూపొందించిన స్పృహ పథకం ద్వారా జైలులో ఉన్న ముద్దాయిలకు సంబంధించిన కుటుంబీకులు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సహాయం అందిస్తామన్నారు. జైలులో ఉండి కోర్టు కేసుల విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిలు ధైర్యంగా ఉండి తమ నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవాలని, అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలని ఆయన సూచించారు. జైలులో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను జైలు సూపరిండెంట్ మల్లెల శ్రీనివాసుని అడిగి తెలుసుకున్నారు.




# పోషకాహారాన్ని సద్వినియోగం విద్యార్థులకు అవగాహన సదస్సు

**చింతపల్లి అక్టోబర్ 9 జనసముద్రంన్యూస్**

పోషకాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ సక్కుబాయి పిలుపునిచ్చారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరనగర్ జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సక్కుబాయి మాట్లాడుతూ %-% పాలు, గుడ్లు వంటి పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు. యుక్తవయసు వచ్చిన అమ్మాయిలకే వివాహాలు జరగాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల సంరక్షణలో టీచర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, హెచ్‌ఎం కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్లు పారిజాత, బాధపల్లి స్వప్న, బాధపల్లి ప్రభావతి, లీలావతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి





**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్**
**నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి**

సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై జరిగిన దాడి దేశ రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలని టి యెన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి అన్నారు హుజూర్నగర్ లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో బుధవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సనాతన ధర్మోనాదం తలకెక్కిన దాడి చేసిన లాయర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీలకతీతంగా అందరూ ఖండించాలని మనువాద మతోన్మాదాన్ని శక్తుల్ని ఎదిరించి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరినారు ఈ మధ్యకాలంలో దసరా సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా పోస్టజి స్టాంప్ తో పాటు 100 రూపాయల నాణాన్ని భారత దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పాల్గొని విడుదల చేయడానికి భారతదేశంలో నన్ని పార్టీలు ఖండించాలని మన భారత దేశ రాజ్యాంగాన్ని ఎన్నడూ ఆర్ఎస్ఎస్ ఆమోదించ లేదని భారత దేశ ప్రజల కోసం ఏం ఘనకార్యం చేసిందని ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు చేస్తుంది ఈ వంద సంవత్సరాలు కాలంలో భారతదేశంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన దీక్షలు చేసిన ఢిల్లీలో వారి మద్దతు తెలిపిందా? కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఆందోళ సంస్థల్లో ప్రజలు ప్రజా పోరాటాలు చేస్తుంటే మద్దతు ఇచ్చిందా ఒక్క విషయంలో కూడా ప్రజల తరపున పోరాటం చేసిన చరిత్ర లేదు ఆర్ఎస్ఎస్ కి బ్రిటిష్ కాలంలో విభజించు పాలించు అనే సూత్రానికి మద్దతిస్తూ బ్రిటిష్ వాళ్ళకి మద్దతు ఇచ్చిన ఆర్ఎస్ఎస్ భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వం 200 సంవత్సరాలు పరిపాలన విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎలాంటి పాత్ర లేని ఆర్ఎస్ఎస్ చరిత్ర హీనమైన ఆర్ఎస్ఎస్ అని అన్నారు ఇలాంటి వాటికి బిజెపి మద్దతు వల్ల అరాచకాలు మత కొట్లాటలు జరుగుతున్నాయని అన్నారు ఇలాంటి ఆర్ఎస్ఎస్ కి కొన్ని మీడియాలు అతిగా ప్రచారం చేయడం సరైనది కాదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పని చేస్తున్న ఉద్యోగులు మరియు ఉపాధి హామీ పథకం కూలీలకు బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలని కోరారు అలాగే వీరు ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్న ఉద్యోగులను పర్మిట్ చేయాలని అప్పటివరకు కనీస వేతనం నెల 26,000 ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో నరసింహారావు వెంకన్న రాజేష్ నాగరాజు రాము తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు రక్షణగా మహిళా బ్లూ కోల్ట్స్



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
నారీ శక్తిలో భాగంగా మహిళల భద్రత కోసం మహిళా బ్లూ కోల్ట్స్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం గారి ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసినట్లు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల పట్ల ఆక తాయిలను అరికట్టేందుకు ఈ మహిళా పోలీసు టీం పని చేస్తున్నట్లు తెలుపడం జరిగింది. ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే 100 నంబర్ కు సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు మండల వ్యాప్తంగా బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు అని మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఓటు చోరీపై పలు డివిజన్లలో సంతకాల సేకరణకు

- **హాజరైన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**
ఓటు చోరీపై పలు డివిజన్లలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఓటు చోరీని అరికట్టడానికి రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని ప్రజలు దీంట్లో భాగస్వామ్యం అవుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో జరుగుతుందని అనుకున్న దానికంటే ఎక్కువ ప్రజల నుంచి స్పందన వస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. మల్కాపూర్ 16 డివిజన్ లో స్థానిక నాయకుడు బొమ్మ ఈశ్వర్ గౌడ్ మరియు డివిజన్ అధ్యక్షుడు కాశీపాక శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, పండుగ సాయి, కొక్కు సందీప్, గొర్రె పోచమల్లు, బొమ్మ సత్యనారాయణ, తొర్తి శ్రీనివాస్, కాసారపు ఎల్లాగౌడ్, తొర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు. 20వ ఇందిరమ్మ కాలనీలో ఆస్తాపురం రమేష్ మరియు లత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆస్తాపురం తిరుమల, పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ డి సి, ఐటీసీ సంస్థల సౌజన్యంతో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

- **ఉచితంగా ట్రైనింగ్, భోజనం వసతి సౌకర్యం**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9**
మహబూబాబాద్ జిల్లా లో ప్రభుత్వ ఉద్యోగం.. ప్రతి ఒక్క విద్యార్థి కల.. తన కలను సాకారం చేసుకునేందుకు కొంతమంది చదువుకుంటూనే పోటీ పరీక్షలు సన్నద్ధమవుతూ ఉంటారు. మరికొందరు అకడమిక్స్ మీద దృష్టి సారించి.. చదువు పూర్తైన తర్వాత పోటీ పరీక్షల మీద దృష్టి పెడుతుంటారు. ప్రభుత్వ కొలువులు మాత్రమే కాదు ఇటీవలి కాలంలో ప్రైవేట్ ఉద్యోగాలు కూడా యువతను బాగా ఆకర్షిస్తున్నాయి. ఐటీ ఉద్యోగాలతో పోలిస్తే జీతాల విషయం ఎలా ఉన్నప్పటికీ.. ఉద్యోగ భద్రత ఉంటుందనే కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలకే మొగ్గుచూపడం జరుగుతుంది. అయితే నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడం అంత సులువు కాదు. ఎంతో మంది పోటీని తట్టుకుని విజయం సాధించాలంటే సరైన శిక్షణ, సన్నద్ధత అవసరం. అయితే పేదరికం కారణంగా కొంతమంది యువత ఈ డబ్బులు లతో కూడిన శిక్షణ తీసుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నిరుద్యోగ యువతకు శు భవార్త వినిపించింది ఉమ్మడి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఎన్ ఎస్ డి సి, ఐటీసీ సంస్థల సౌజన్యంతో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ట్రైనింగ్, భోజనం, వసతి సౌకర్యం, ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ సామాజికవర్గాలకు చెందిన యువతీ యువకులకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా శిక్షణ అందించనున్నారు. ఇందుకోసం ఆసక్తి కలిగిన యువత దరఖాస్తులు చేసుకోవాలని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ భూక్యా స్రవంతి తెలిపారు. ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తారు. అభ్యర్థులు అక్టోబర్ 15వ తేదీలోపు జిల్లా కో-ఆర్డినేటర్ భూక్యా స్రవంతి ని సంప్రదించాలి అని అన్నారు. ఎంపికైన వారికి తెలంగాణ అన్ని జిల్లాలో ఉచితంగా శిక్షణ తో పాటుగా వారికి వసతి, భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కో - ఆర్డినేటర్ స్రవంతి వెల్లడించారు. ఇంకా ఏవైనా వివరాల కావాలనుకుంటే 9063484855 ఫోన్ నంబర్ సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థుల ఉద్యమం యువతకు నూతన దిశ

- **కేతావత్ బాబురామ్ జిల్లా అధ్యక్షుడి విద్యార్థుల రాజకీయ పార్టీ నియామక పిలుపునిచ్చారు**



**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9 నల్గొండ జిల్లా. దేవరకొండ**
నల్లగొండ జిల్లాలో ఎవరికైనా పోటీ చేయాలంటే సంప్రదించాలని కోరారు అదే విధంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. నేటిరాజకీయాల్లో విద్యార్థి శక్తికి సరైన గౌరవం రావడం లేదు.అందుకే విద్యార్థుల స్వరాన్ని ప్రజల స్వరంగా మార్చే లక్ష్యంతో.విద్యార్థుల రాజకీయ పార్టీ"బలంగా ముందుకు సాగుతోంది.మన జిల్లా లో విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగం, హాస్టల్సదుపాయాల లోపం, ఫీజు ఎగవేతలు, అవినీతి వంటి అంశాలపై పోరాడేందుకుసిద్ధమైన యువతను ఇప్పుడు ముందుకు తీసుకురావాలి. మండల, నియోజకవర్గ, గ్రామ స్థాయిలో విద్యార్థికార్యకర్తల నియామక కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లాలోన్యాయం, సమానత్వం, విద్యార్థి హక్కుల కోసం కట్టుబడి ఉన్న యువత అందరూపార్టీతో కలవాలని ఆహ్వానం. సంప్రదించండి:కేతావత్ బాబురామ్ నాయక్ జిల్లా అధ్యక్షుడు, విద్యార్థుల రాజకీయ పార్టీ 9959054491

# ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా.బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9**
**నల్గొండ జిల్లా. దేవరకొండ**
55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామాలు చేసింది అని అన్నారు.గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా. అని ఆయన అన్నారు.చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి అని ఆయన అడిగారు.మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలు అయింది అని ఆయన తెలిపారు.22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారు తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు అని ఆయన ఆరోపించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం. 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంతు రెడ్డి, తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారు అని ఆయన అన్నారు.బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు.రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపండి. మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడండి. పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్పండి అని ఆయన తెలిపారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయండి. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించండి. ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుంది. ఢిల్లీని నిలదీస్తుంది అని ఆయన అన్నారు.

# సాయి నగర్‌లో రోడ్డు పనులకు శ్రీకారం

- **ప్రతి కాలనీకి అభివృద్ధి చేరేలా కృషి**
- **కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్**



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.08) జనసముద్రం న్యూస్**
చర్లపల్లి డివిజన్‌లోని సాయి నగర్ కాలనీలో 500 మీటర్ల రోడ్డు పనులకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం శుభారంభం చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆమె మాట్లాడుతూ ప్రతి కాలనీకి అభివృద్ధి పనులు చేరాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నాం అని తెలిపారు.ప్రజల నిత్య రవాణా సౌకర్యం దృష్ట్యా ఈ రోడ్డు పనులు అత్యవసరమని పేర్కొన్నారు.నాణ్యతతో కూడిన రోడ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కాంట్రాక్టర్‌కి తగిన సూచనలు చేసినట్లు చెప్పారు.ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులను వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.చర్లపల్లి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి సాధించడం మా ప్రధాన లక్ష్యం అని బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు.

# మీర్‌పేట్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.08) జనసముద్రం న్యూస్**
మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని నోమా కళ్యాణ మండపం నుండి రైల్వే ట్రాక్ వరకు ఇటీవల ప్రారంభించిన బాక్స్ డ్రైన్ వెడల్పు నిర్మాణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ వెడల్పు నిర్మాణం పూర్తయితే వర్షపు నీరు నిలవకుండా,డ్రైనేజీ నీరు రోడ్లపైకి రాకుండా సమస్యలు నివారించవచ్చు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలు తగ్గుతాయి అని తెలిపారు.పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈ రూప,ఏఈ లింగారావు,వర్క్ ఇన్స్పెక్టర్ చారి,శ్రీనివాస్,స్థానిక నాయకులు సాయి కుమార్,శేఖర్ గౌడ్,దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డ్ కార్యక్రమ నిర్వహణ



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.08) జనసముద్రం న్యూస్**
**భూదాన్ పోచంపల్లి:-**
కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పిలాయి పల్లి గ్రామంలో గురువారం రోజున కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నేతలు కే.రామకృష్ణా రెడ్డి,మాడుగుల ప్రభాకర్ రెడ్డి,కందాల భూపాల్ రెడ్డి,మల్లారెడ్డి,సుధాకర్ రెడ్డి,పాక వెంకటేష్ యాదవ్, అందేల హరీష్, బంధారపు లక్ష్మణ్, జగన్నాథం, సాగర్ తో పాటు పలువురు పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన నేతలు

**సికింద్రాబాద్, అక్టోబర్ 9 (జనసముద్రం న్యూస్):**
ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. నాగిరెడ్డి ని ఆర్టీసీ బహుజన కార్మిక సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు.



**నాయకులు ఎండీ గారికి వివరణ ఇచ్చిన అంశాలు:**
ఆర్టీసీ కార్మికులు చాలా కాలంగా అసంతృప్తితో ఉన్నారు. మీరు బాధ్యతలు స్వీకరించిన తర్వాత కొంతమంది ఆశాభావంతో ఉన్నారని తెలియజేశారు. కార్మికుల కోరిక మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. రెండు వేల ఇరవై ఒకటవ ఏడాది జీత శ్రేణిని వెంటనే అమలులోకి తేవాలి. రెండు వేల పదిహేడు సంవత్సరానికి సంబంధించిన జీత భత్యాల బకాయిలను చెల్లించాలి. ఉద్యోగుల పిల్లల భర్తీ ప్రక్రియలో తాత్కాలికంగా కన్సల్టెన్సీ పద్ధతిలో నియమించబడినవారిని రెగ్యులర్ ఉద్యోగాలుగా మారుస్తూ నిర్ణయం తీసుకోవాలని విన్నవించారు. నెలకు ఇరువై ఆరు వందల రూపాయల జీతంతో కుటుంబ పోషణ కష్టతరమని, వారి ఉద్యోగాలను శాశ్వతంగా చేయాలని కోరారు. ఇప్పటివరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను పూర్తిగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న కండక్టర్, డ్రైవర్, మెకానిక్, శ్రమికులు, కార్యాలయ సిబ్బంది నియామకాన్ని త్వరితగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు:**
జై సత్యనారాయణ గౌడ్ ప్రధాన సలహాదారు, జి. వి. కె. యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు, సుద్దాల సురేష్ కార్యనిర్వాహక అధ్యక్షులు, డి. రామచంద్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జి. బయన్న, బి. శ్రీనివాస్ గౌడ్, ఎస్. నరసింహ, ఎ. శ్రీనివాస్జి, సురేఖ, ఏ. వి. సరిత, పి. నాగేష్,ఆర్టీసీ బహుజన కార్మిక సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9**
**నల్గొండ జిల్లా. దేవరకొండ**



మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించిన దేవరకొండ మండలం ధర్మ తండాకు చెందిన మూడవత్ శిరీష తండ్రి దేశాయ్ నీ,ధర్మ తండాకు చెందిన మూడవత్ మేఘన తండ్రి బాలు నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. అనంతరం తస్యశ్రీ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఉన్నత విద్యలో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు

- స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
- బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 9.నల్గొండ జిల్లా. దేవరకొండ**
రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపు నిచ్చారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారు అని ఆయన తెలిపారు.రైతు బోనస్ బోగస్ చేశారు,1300 కోట్లు పెండింగ్ లో పెట్టారు.నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అన్న మాట నీటి మూటలేయ్యాయి అని ఆయన తెలిపారు.పింఛన్లు పెంచడం దేవుడెరుగు, ఉన్న పింఛనల్లో కోత విధించారు అని ఆయన తెలిపారు.అభయహస్తం మేనిఫెస్టోలో మహాలక్ష్మి పేరిట ఇచ్చిన గ్యారెంటీలోని మొదటి హామీ ప్రతి మహిళకు నెలకు రూ.2500 గురించి ప్రస్తావన లేదు అని ఆయన అన్నారు.చివరి గ్యారెంటీ చేయూతలో చెప్పిన రూ.4000 పింఛన్ గురించి ఒక్క మాట లేదు.ఇగ 420 హామీలకు దిక్కే లేదు అని అన్నారు.పరిపాలన గాలికి వదిలి, ప్రతీకార చర్యలకు ప్రభుత్వం దిగింది అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.09) జనసముద్రం న్యూస్**
భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జరగబోయే సర్పంచ్,ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా సిపిఎం ప్రాతినిధ్యం వహించిన గ్రామాలలో,మండలాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామాల,మండలాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు.నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు,కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని తెలిపారు.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు,మద్యం,అలవికాని హామీలకు మోసపోకుండా నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశానికి మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,గ్రామ శాఖ కార్యదర్శి కూకుంట్ల కృష్ణ,సభ్యులు కొండ లక్ష్మయ్య,కాసారం మల్లయ్య,కొండ హైమావతి,కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# భాషగోని చక్రపాణి యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మీసాల రాజేష్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.09) జనసముద్రం న్యూస్**
పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ వాసి తెలంగాణ ఉద్యమకారుడు భషగొని చక్రపాణి యాదవ్ అకాల మరణానికి చింతిస్తూ గురువారం రోజున ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొన్న పోచారం మున్సిపాలిటీ తెలంగాణ ఉద్యమకారులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సుదీర్ఘ పోరాటం జై తెలంగాణ అనే నినాదంతో తెలంగాణ ప్రజలు తమ ప్రాంతానికి స్వయంపన సంస్కృతి ఉద్యోగ వ్యాపార అవకాశాలు కావాలని డిమాండ్ చేశారు.ఉద్యమం అనేక దశాబ్దాల పాటు సాగింది 2014లో తెలంగాణ రాష్ట్రం అవతరించడంతో విజయవంతమైంది.మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన భాష్యం భాషగోని చక్రపాణి యాదవ్ ఉద్యమంలో చురుకుగా పాల్గొని యంనం పేట,ఇస్మాయిల్ ఖాన్ గూడకు కృష్ణా జలాలు రావాలని, అధికారుల చుట్టూ తిరిగి తన వంతు ప్రయత్నం చేసి చివరి శ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమకారుడు భాషగొని చక్రపాణి యాదవ్ మన మధ్యన లేకున్నా ఆయన ఆశయాల ముందుకు తీసుకువెళ్లడానికి మనందరం కృషి చేయాలని అన్నారు.భాషగోని చక్రపాణి యాదవ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించిన యమునంపేట తెలంగాణ ఉద్యమకారులు.ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ ఎస్సీ సెల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మీసాల రాజేష్ పాల్గొని భాషగొని చక్రపాణి యాదవ్ కుటుంబ సభ్యులు పరామర్శించి వారికి మనోధైర్యాన్ని తెలిపి చక్రపాణి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.



# స్వాతంత్ర్య సమరయోధుల కథనాల పుస్తక పంపిణీ చేసిన బీసీ కొండలు

**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 9**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల కథనాల పుస్తకాన్ని పట్లవీడు గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కథనాలను గుర్తుచేస్తూ అద్భుతమైన పుస్తకాన్ని రచించిన, అందజేసిన జర్నలిస్ట్ పాగళ్ళ చంద్రశేఖర్ కి అభినందనలు తెలియజేశారు. గతంలో పల్నాడులో పరమేశ్వరుడు, జేవియర్ విక్టరీ, టు గుడ్ విలేజ్ ముటుకూరు, ఇప్పుడు స్వాతంత్ర్య సమరయోధుల అనే పుస్తకాలను రచించిన జర్నలిస్ట్ చంద్రశేఖర్ పట్లవీడు గ్రామానికి చెందిన వ్యక్తి కావడం మాకు ఎంతో గర్వకారణం,ఆనందాన్ని కలుగ చేసిందని మరి ఇలాంటి పుస్తకాలు మరెన్నో రచిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందుతూ పట్లవీడు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని, పుట్టిన ఊరును మరువద్దని, జీవితంలో అనేకమైన ఉన్నత శిఖరాలను అవరోధించాలని బత్తుల ఏడుకొండలు కోరారు. కార్యక్రమంలో బీసీ కొండలు, తాటికొండ పకీర రెడ్డి, కొండా ముసలయ్య, బోయిన చిన్న లింగయ్య, గుండెబోయిన లింగారావు, షేక్ మహబూబ్ బాషా, బిరవల్లి అంజిరెడ్డి, దేవరకొండ కాజా, గంగనబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేసిన రేవంత్ రెడ్డి

- సరియైన ప్రణాళికలు లేకుండా సరియైన వాదనలు లేకుండా హైకోర్టులో 42% బీసీ రిజర్వేషన్ వీగిపోయేట్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల శ్రీనివాసులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.09) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
బీసీలకు 42% పర్సంటేజ్ రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని తూతూ మంత్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9 జారీ చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు.గురువారం రోజున హైకోర్టులో జరిగిన వాదనల తదుపరి 4 వారాలు లోపు కౌంటర్ దాఖలు చేసే విధంగా జీవో పై స్టే విధించిన హైకోర్టు.నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధత లేని పార్టీ టూ పర్సంటేజ్ అమలు జరగదు అని తెలిసి కూడా,రాష్ట్రంలో బీసీలనే కాక అందరిని మభ్యపెట్టే రేవంత్ రెడ్డి హైకోర్టు దెబ్బతో ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు.ఇకనైనా చట్టబద్ధత తోటి బీసీలకు 42% అతి తొందరగా తీసుకొచ్చి అమలు చేయాల్సిందిగా కోరారు.కల్లబొల్లి మాటలు చెప్పి మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మరొక్కసారి బీసీలను మోసం చేద్దామనుకోవడం మానుకోవాలని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమించి కాంగ్రెస్ ప్రభుత్వం నడ్డి విరుస్తామని తెలియజేశారు. 42% బిసి రిజర్వేషన్ చట్టబద్ధత తెచ్చి స్థానిక ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఉద్యమించడం జరుగుతుంది ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్యవైశ్యం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్,అమృతం శివకుమార్,కొంతం భాస్కర్ గౌడ్,ఎండి మిట్టు,భానోత్ నరేందర్ నాయక్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దేవరకొండ శ్రీనివాస్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, రామ్ శర్మ, వంగరి పరంకుశం,కొండ శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరేవులలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9**





మండలంలోని మద్దిరేవుల గ్రామపంచాయతీ సచివాలయం లో నీ హెల్త్ సబ్ సెంటర్ నందు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు పంచాయతీ కార్యదర్శి రజినీస్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యటిక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్లు వైద్య రంగంలో జరుగుతున్నటువంటి ఔషధాలపై మరియు వివిధ ల్యాబ్ పరీక్షలపై అత్యవసర మందులపై తగ్గించిన జిఎస్టి సుంకం గురించి ప్రజలకు తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గతంలో ఉన్న జీఎస్టీకి నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీకి మధ్య తేడాలను తగ్గిన ధరలను విభాగాల వారీగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజల నుంచి కూడా ప్రతిస్పందనను తగ్గిన ధరలకు స్పందించిన తీరును వీడియోలు తీసి ప్రభుత్వ వెబ్సైట్లో పొందుపరుస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏం ఎల్ హెచ్ పి దీప్తి, ఏఎన్ఎం విజయ కుమారి హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది నందిని, మల్లికార్జున, మస్తాన్, ఆశలు మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా ద్వాదశ కోవెల ప్రదక్షిణలు. ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాల్లో గురువారం జరిగిన విశేష కార్యక్రమాల తో ముగిశాయి. శయన శ్రీ మహావిష్ణువు అలంకార లో శ్రీవారు. స్వామి వారు ఆలయ ముఖా మండపంలో గురువారం తెల్లవారు జాము నుంచి శ్రీ శయన మహావిష్ణువు స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామి వారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఏడవ రోజు అలంకారంలో ఉన్న స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ అలంకారం భక్తుల్ని ఎంతో ఆకట్టుకుంది. ముందుగా శ్రీవారి గ్రామోత్సవాన్ని తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో అట్టహాసంగా జరిపారు.

### చూర్ణోత్సవం, వసంతోత్సవం.

ఉదయం ఆలయంలో పడమర గోపురం వద్ద నిత్యార్చన, నిత్య హోమాలు వేద పారాయణలు నిర్వహించారు. అనంతరం చూర్ణోత్సవం, వసంతోత్సవాన్ని వేద పండితులు అంగరంగ వైభవంగా చేశారు. శ్రీవారిని, అమ్మవార్లను ఉంచి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు .అనంతరం వసంతాలను మంత్రోచ్చారణల నడుమ శ్రీవారికి సమర్పించి భక్తులకు



శయన శ్రీ మహావిష్ణు అలంకారంలో శ్రీ స్వామి వారు.

అందజేశారు. తుళక్కం వాహనంపై శ్రీవారి పురవీధులలో గజ ,అశ్వముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు భక్తులపై వసంతాన్ని తిలకించారు.

### ద్వాదశ కోవెల ప్రదక్షిణలు

రాత్రి ఆలయంలో 12 రకాలు వాయిద్యాలు 12 రకాల పిండి వంటల ఆరగింపులతో భక్తజన సంద్రోహంతో ద్వాదశ కోవెల ప్రదక్షిణలు వైభవంగా జరిగాయి. శ్రీ స్వామివారి ఉభయ దేవేరులతో తొళక్కం వాహనంపై పుష్పాలంకారాలతో ఆసినులయ్యారు. భక్తులు ,అధికారులు స్వామివారి వాహనాన్ని ఆలయంలో 12 సార్లు ప్రదక్షిణాలు చేయించారు. ఒక్కో



తుళక్కం వాహనంపై పురవీధుల్లో శ్రీవారు. వసంతోత్సవం జల్లుతున్న అర్చకులు.

ప్రదక్షణ ఒక్కో రకం వాయిద్యంతో, ఒక్కో పిండి వంట నైవేద్యాంతో ఘనంగా జరిగింది .అనంతరం శ్రీవారి పుష్ప యాగోత్సవ సేవను అర్చకులు అత్యంత వైభవంగా జరిపారు. ఉదయం భజనలు, భక్తి రంజని, కూచిపూడి నృత్య ప్రదర్శన, నాద స్వరకచేరి, హరికథ , నృత్య ప్రదర్శనలు భక్తుల ఎంతో అలరించాయి. వీటితో బ్రహ్మోత్సవాలు ఆలయంలో పరిసమాప్తమయ్యాయి. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నేటి నుంచి ఆలయంలో నిత్యార్జిత కళ్యాణాలు ఆర్జిత సేవలను పునరుద్ధరిస్తామని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు.

# మార్కెట్ యార్డ్ కార్య వర్గ సమావేశం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల లో గోపాలపురం ఏ యమ్ సి కార్య వర్గ సమావేశం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణం లో ఎ యమ్ సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు అధ్యక్షతన గురువారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ నందు నిర్వహిస్తున్న నిమ్మకాయల క్రయ విక్రయాల కు సంబంధించిన పలు అంశాలు కమీషన్ వ్యాపారులు, మార్కెటింగ్ సిబ్బంది చేసిన అన్ని అంశాలను పరిశీలించి పలు తీర్మానాలు చేశారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో మార్కెట్ యార్డ్ అన్ని వసతులతో అభివృద్ధి చేసి రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ గారు,ఎం యమ్ సి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు కూనమపం ప్రసాద్,స్తానిక నిమ్మకాయ కమిషన్ వ్యాపారులు,ఎం యమ్ సి అధికారులు,మండల ఐ టి డి పి పార్టీ అధ్యక్షులు ఏపూరికిషోర్, మండల పార్టీ నాయకులు, నాదెళ్ల వెంకటేశ్వరరావు,యలమంచిలి బాబీ,ఘంట శ్రీనివాసరావు, పాకనాటి శేషు,జంగా కృష్ణమూర్తి, బోట్ల సాయి, తదితరులున్నారు.

# చంద్రపల్లి చెరువుకు నీరు తెప్పించిన ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 09 ( ప్యాపిలి)**



డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సహకారంతో ప్యాపిలి మండలం చంద్ర పల్లి గ్రామ మరొకసారి రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి చెరువులకు నీరు అందించి రైతుల కోసం ఇచ్చిన మాట నెరవేర్చారు అందుకు హుస్సేనాపురం, చ%శీ%ద్రపల్లె రైతులు ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ చంద్రపల్లి గ్రామ చెరువుకు తెప్పిస్తామని చెప్పారు ఇచ్చిన మాట నెరవేర్చి నందుకు చంద్ర పల్లి గ్రామ చెరువు కింద ఉన్న గ్రామాల రైతులు అందరూ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి. లక్ష్మి నారాయణ ప్యాపిలి , బిజెపి మండల అధ్యక్షులు కే. బి. దామోదర్ నాయుడు.ఆదినారాయణ హుసేనాపురం టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, గంగాధర్ రెడ్డి. జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వల్లే కలిగే నష్టాలు అవగాహన సదస్సు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 9**

భీమడోలు మండలం లోని ఎం.ఎం పురం గ్రామం లో ఏలూరు జిల్లా చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం బాల్య వివాహాలను అరికడదాం, బాలల భవిష్యత్తు కాపాడుదాం , అనే అంశంపై అవేర్నెస్ ప్రోగ్రాం మరియు అవగాహన ర్యాలీ చేశారు. ఎం ఎం పురం గ్రామ సచివాలయ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పి లక్ష్మీ సుజనా మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ పరిధిలోని బాల్య వివాహాలను అరికట్టడం, బాలురు లేదా బాలికలు అయిన పిల్లలు యొక్క సంరక్షణ వారి ఆరోగ్య పరిరక్షణ గ్రామాల్లో బాలల స్నేహపూర్వక వాతావరణం సృష్టించడం. బాల్య వివాహాల నిరోధం గురించి, బాల్య




వివాహాలు జరిగితే కలిగే దుష్ప్రభాల గురించి అవగాహన కలిగించారు. బాల్య వివాహ రహిత దేశంగా ఫ్రీ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. అధికారులకు ప్రజలు కూడా బాధ్యతగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే తప్పకుండా అందరూ ఫ్రీ ఇండియా సాధించగలం అని . ఆదరణ మరియు రక్షణ కావలసిన బాలలను గుర్తించినప్పుడు చైల్డ్ లైన్ 1098 ఉచిత టెలిఫోన్ నెంబర్ కు లేదా డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్కు లేదా బాలల కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థకు సమాచారం అందించి ఈ బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు అయ్యేలాగా చూడాలని గ్రామ పరిధిలో ఎక్కడైనా బాల్యవివాహం గనుక జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే దగ్గర్లో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు గాని, ఆశ వర్కర్లకు కానీ, సచివాలయంలో ఉన్న జీఎంఎస్కే కి కానీ ఈ సమాచారం అందించడం ద్వారా బాల్య వివాహం ఆపడమే కాకుండా ఆ బాలిక యొక్క జీవనస్థితిని మెరుగు పరచవచ్చు అని తదుపరి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఏ ఎఫ్.క్రాఫ్ స్టాఫ్ చంద్రకళ, అంగన్వాడి కార్యకర్తలు, మరియు మహిళలు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్ యజమానులకు ప్రభుత్వం సువర్ణావకాశం

- **అంబటి రాంబాబు నగర పంచాయతీ కమిషనర్**

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 09 చింతలపూడి, ఏలూరు జిల్లా:**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనధికార లేఅవుట్‌లను క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని మరోసారి కల్పించింది. 2025 జూన్ 30వ తేదీకి ముందు ప్లాట్లు కొనుగోలు చేసినవారు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన అనధికార లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (లేఔట్ రెగ్యులర్జైషన్ స్కీం లర్స్) ద్వారా తమ స్థలాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. నగర పంచాయతీ కమిషనర్ మాట్లాడుతూ, “అనధికార లేఅవుట్‌లో ప్లాటు కొనుగోలు చేసి, అది రిజిస్ట్రేషన్ అయి ఉన్నవారు నిర్ణయించిన రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఇది భవిష్యత్తులో ఆస్తి భద్రతకు కీలకమైన అడుగు,” అని తెలిపారు. క్రమబద్ధీకరణ చేయని యజమానులు భవిష్యత్తులో తమ స్థలంలో భవన నిర్మాణం చేపట్టడానికి అనర్హులుగా పరిగణించబడతారని, సంబంధిత సర్వే నంబర్లు బ్లాక్ చేయబడతాయని ఆయన హెచ్చరించారు. అంతేకాక, అటువంటి స్థలాలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి అనధికార లేఅవుట్ లేదా ఫ్లాట్ యజమాని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# మానసిక ఆరోగ్యంతోనే ఉన్నత విద్య.. జిల్లా మానసిక కౌన్సెలర్ సుధీర్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

వరల్డ్ మెంటల్ హెల్త్ వీక్ లో భాగంగా ఏ పి సి పంకజ్ కుమార్, జి సి డి ఓ బి. నవీన ఆదేశానుసారం గురువారం ఉదయం తిరుమలం పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు. ఫణి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సమగ్ర శిక్ష అభియాన్ నుంచి జిల్లా మానసిక కౌన్సెలర్ ఎమ్. సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలని, విద్యార్థులు వినూత్నంగా



ఆలోచించాలని, పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలని, నాణ్యమైన ఆహారం తీసుకోవాలని, భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటూ సత్ప్రవర్తన అలవాటు చేసుకోవాలని, విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఏర్పరచుకుని చదవాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగం, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఎస్ ఎస్ ఏ వారికి, విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించిన సుధీర్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులున్నారు.

# ప్రగడవరంలో ఎక్సైంజ్ వారి దాడులు

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 09**



ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది సంయుక్తంగా కలిసి చింతలపూడి మండలం లో గల ప్రగడవరం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , కంకిపాడు సతీష్ వద్ద (2) లీటర్లు నాటు సారాయి మరియు కొనకళ్ళ అంజమ్మ వద్ద నుండి (2) లీటరు కలిపి మొత్తం (4) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , వారిద్దరి పై కేసు నమోదు చేయడమైనది అలాగే ఈ రోజు చింతలపూడి మండలం పంతంగలగూడెం గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న దేశావతు శ్రావణి అను మహిళ ను చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బింస్ చట్టం ప్రకారం హాజరు పరచి , నమోదు చేసిన బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్ల%శీ%ఘన కు గాను రూ.10,000/- జరిమానా విధించిన రొక్కమును సదరు మహిళ ఈ రోజు చలానా రూపములో ప్రమభుత్వమునకు పూర్తిగా చెల్లించడమైనది ఈ దాడులలో ఇస్టఫ్ ఏలూరు, ఎస్.ఐ. ఎండీ.ఆరిఫ్ , మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# వస్తువులుపై జి,యస్,టి, తగ్గింపుతో ప్రజలకు ఊరట.. .

**కుందుర్పి, అక్టోబర్ 9 జనసముద్రం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ శ్లాబులు ను తగ్గించడంతో సామాన్యులు, మధ్యతరగతి, కుటుంబాలకు, వస్తువులు కొనుగోలు పట్ల ప్రజలకు ఖర్చు బారంను తగ్గనుందని, మండలాభివృద్ధి అధికారి మాధవి, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవిని,లు ప్రజలకు విద్యార్థులకు తెలిపారు. గురువారం మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ జి,యస్,టి,పైన విద్యార్థులకు గ్రామ ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. జీఎస్టీ స్లాబ్ లో తగ్గింపులో ప్రజలకు కలిగే లబ్ధిపైన అవగాహన కల్పించి జన జాగృతి చేశారు. సర్కార్ లు చేపట్టిన సంస్కరణలోను భాగంగా. గత నెల 22 నుంచి 5% శాతం నుంచి 18



శాతం స్లాబ్లను మాత్రమే అమల్లోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు . తద్వారా నిత్యవసర సరుకులు వస్తువుల పైన పన్ను భారం తగ్గించడంతో ప్రజలకు ఖర్చులు ఆర్థిక భారం తగ్గిపోయిందని వివరించారు. అనంతరం విద్యార్థులకు జీఎస్టీ పైన అవగాహన కల్పించేలా వ్యాస రచన పోటీలు చేపట్టారు. ఎస్టి పై ప్రజల కోసం గ్రామ పురవీధుల గుండా ర్యాలీ పాఠశాల నుంచి నిర్వహించారు. అనంతరం మండల అభివృద్ధి పనులను మండల అభివృద్ధి అధికారి మాధవి పరిశీలించారు. ఈ అవగాహన ర్యాలీలో ఛైర్మెన్, చిరంజీవి, సర్పంచ్, అసినబి అతావుల్లా,గ్రామ పెద్దలు, రామిరెడ్డి, డీలర్, విరుపాక్షి ,పంచాయతీ సెక్రటరీ, నవీన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎం.డి, సి.హెచ్ ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా

- **రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి**

**రాజంపేట జన సముద్రం న్యూస్ అక్టోబర్ 09**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డీ. ఇ. ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డి.పి.టి.ఓ, ఏ ఎస్పి, పలువురు ప్రభుత్వ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు జోనల్ అధికారులు జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డిఇఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి మరో ప్రశంసా పత్రం అందుకున్నారు విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు 102 వ అవార్డు అందుకున్నట్లుగా వీరు ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిత్య అన్నదాన కార్యక్రమాలు జరిపిస్తున్నారని వీరు ప్రత్యేక అభినందన అవార్డు ప్రశంసా పత్రం వీరికి వరించిందని పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మాధవి లత , సూపర్డెంట్ మెకానికల్ ఛార్జ్ మెన్, మెయింటెనెన్స్ విభాగం ఇన్చార్జి ఎం ఎఫ్ బోయలకుంట్ల మురళీమోహన్ రాజు, టిఐ 3 శోభా దేవి, అసిస్టెంట్ మేనేజర్ కృష్ణమూర్తి అసిస్టెంట్ మేనేజర్ ప్రమీల రాణి జూనియర్ అసిస్టెంట్ మోడపోతుల రమణయ్య టీ/వై ఏ డి సి శ్రీనివాసులు జి, మొదలగు వారు తెలిపారు

# రంగులు మార్చే "ఊసరవెల్లులు" ఖద్దర్ చొక్కాల మాటున భూ కబ్జాలు..!!

- ఏ ప్రభుత్వం వస్తే..! ఆ ప్రభుత్వం రంగులు పూసుకుని భూకబ్జాలు చేయడం వీరికి.. "వెన్నతో పెట్టిన విద్య"..!!
- ఈ బకాసురుల పేర్లు చెబితే పట్టీ పట్టనిట్టు వ్యవహరిస్తున్న అధికారులు..!!నాయకులు??
- ప్రభుత్వాన్ని మోసం చేసి చిన్న ఓరంపాడు గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ అధికారుల కను సైగల్లో... బడా రాజకీయ నాయకుల అండదండలతో... సర్వేనెంబర్ 1908/3 లో ఉన్న ప్రభుత్వ భూమిని కోట్ల రూపాయలు దండుకుంటున్న భూ బకాసురులపై కేసులు పెట్టండి.... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి
అక్టోబర్ 9 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది.. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు జిల్లా అధ్యక్షులు పందు గోల మణి.

సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. వ్యవసాయ కార్మిక సంఘం రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య హాజరు కావడం జరిగింది..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో చిన్న ఓరంపాడు పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 1908/3 లో 10 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నది సదరు భూమిని కొంతమంది లోకల్ గా ఉన్నటువంటిరాజకీయనాయకులుఅండదండలతో ఖద్దర్ బాంబులు... సదరు భూమిని దళారి రూపంలో అక్కడికి వచ్చిన వారికి వచ్చినట్లు వాళ్లను మేనేజ్ చేసుకుని కొంచెం కొంచెం భూమిని అమ్ముకుంటూలక్షలకోట్లురూపాయలసంపాదించుకు ంటూ అక్కడికి ఎవరైనా వికలాంగులు గాని. నిరుపేద అయినటువంటి వారు వచ్చితే వాళ్ళను బెదిరిస్తూ సదరు భూమి మాది అని చెబుతూ భయ ప్రాంతానికిగురిచేస్తూఇబ్బందిపెట్టడం జరుగుతుంది.. ఇప్పటికే దాదాపు 7 ఎకరాలు ప్రభుత్వ భూమిని అమ్ముకొని లక్షలు, కోట్లు రూపాయలు సంపాదించుకుంటున్న కూడా రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లుగా వారు ఇచ్చిన ముడుపులు తీసుకుని ఏమాత్రం ప్రభుత్వం భూములను పట్టించుకోకుండా ప్రభుత్వానికి లక్షలు, కోట్ల రూపాయలు నష్టం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రెవిన్యూ వారు చొరవ తీసుకొని ఇప్పుడు ఉన్నటువంటి మండల తాసిల్దార్ ( ఎమ్మార్వో) గమనించి వెంటనే సదరు భూమిలోకి పోయి విచారణ చేసి సదరు భూమి కొంతమంది చోటా రాజకీయ నాయకులు మాది అంటున్నటువంటి వారిపైన వెంటనే చర్యలు తీసుకొని వారు ఇంతవరకు అమ్ముకున్న భూమి డబ్బులను.. మరల ప్రభుత్వానికే చందేతట్లు వసూలు చేసి వారిపై కేసులు పెట్టి సదరు భూమిని పక్కనే ఉన్నటువంటి ఎస్సీ.ఎస్టీ. బీసీ మైనారిటీ నిరుపేద అయినటువంటి వారికి ఇంటి పట్టాలకు కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ "సిపిఐ" ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉన్నాము..

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం వెంకటరమణ, . కట్టారి గోపాల్ పాల్గొన్నారు..

# రంగు రాళ్ళ గనులకేటాయింపు విషయం మండి పడుతున్న బకులూరు పంచాయతీ ప్రజలు త్రవ్వకంఆపాలని ప్రజలు డిమాండ్

## మండలరెవిన్యూ,ఫారెస్ట్ అధికారులు,పట్టించు కోవాలని ప్రజలు వి న్నపం



**జనసముద్రంన్యూస్ అక్టోబర్, తేది 8:**

అల్లూరిసీతరామజిల్లాకొయ్యురుమండలంబకులూరు పంచాయతీలో రంగురాళ్ళ గనులకేటాయింపు విషయంలో పంచాయతీ ప్రజలు ఆగ్రహం వ్యక్తపరు స్తున్నారు గిరిజన చట్టాలు హక్కులు కోసం పోరాటం చేసే పార్టీలో నాయకుడు పొట్టిక సత్యనారాయణ ఈ నిర్ణయం తీసుకోవటం, సంబంధించిన

పంచాయతీ గ్రామాలలో ప్రజలు తప్పుపడుతు, మండి పడుతున్నారు,

మాగ్రామము లో రంగురాళ్ళ కోరి త్రవ్వాకానికి మేము పూర్తి వ్యతిరేకిస్తున్నాము అని పత్రిక మూలముగాతీరస్కర్ణ తెలియజేశారు.ఇది ఆపకుండా ముందుకూ వెళితే తప్ప కుండాప్రజలు తిరుగాబడే అవకాశం. ఉంటుంది. రంగు రాళ్ళ క్వారీ త్రవ్వకానికి వందకి వంద శా తం మేము వ్యతీ రేకిస్తున్నట్లు ముక్తా కంఠంతో ప్రజలు నొక్కి వక్కనించారు. వెనక్కి నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటున్నాప్రజానీకం.

ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, పిసాకమిటీ సభ్యులు గ్రామ పెద్దలు సమాజక సేవకులు అందరి నిర్ణయాలతో ఈ తీర్మానం. జరిగింది.

# బోధపల్లెలో జూలు విదిలుస్తున్న జూదాలు

**కుందుర్పి, అక్టోబర్, 9,జనసముద్రం న్యూస్ :**

మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏ నుముల దొడ్డి గ్రామపంచాయతీలోని బోదపల్లి గ్రామంలో పేకాట, బొమ్మ బొరుసు జూదాలును జాలు విదులుస్తున్నాయని అనడంలో సందేహం లేదు. గ్రామంలో ఊరు ముందు తోటలో రాత్రికి పేకాట జూదం రూ,50 వేల నుంచి లక్ష రూపాయల దాకా ఆట కొనసాగుతుందని, పగటి సమయంలో ఈరన్న తోటలో బొమ్మ బొరుసు జూదం రూ,లక్షల్లో జరుగుతుందని ఆ గ్రామస్తులు విలేకరులుతో వాపోయారు. అదేవిధంగా కొల్లాపురం ఆలయం వద్ద రాత్రి 9 గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు జూదాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆ గ్రామంలో జూదాలు కొనసాగుతున్న పోలీసులు ఇంతవరకు దృష్టి సారించకపోవడంలో అంతరమేమిటో తెలియ రాలేదన్నారు.

ఈ జూదాలు పడటానికి బానిసైన జూదారులు బంగారు ఆభరణాలు, చరవాణిలు, ద్విచక్ర వాహనాలును, వడ్డీ వ్యాపారల వద్ద తాకటు ట పెడుతున్నారు. దీంతో వచ్చిన సొమ్మును జూదారులు మద్యం సేవించడం , పేకాట ఆడడం, బొమ్మ బారుస జూదం ఆడటం, చెడు వ్యసనాలకు తరలివేస్తున్నారు.

దీంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జూదాలను ఆడటానికి నిత్యం చెర్లోపల్లి కైరేవు గంగవరం మాకోడికి, అండేపల్లి, తిమ్మాపురం, కొత్తూరు, తూమకుంట, తెనగల్లు, లక్కం పల్లి, గ్రామాలునుంచిజూదారులుఆడడానికివిచ్చేస్తున్నారు. గ్రామంలోనే జూదాల ఆడే వారికి అధిక వడ్డీచే ఇచ్చే నిర్వాహకులు డబ్బు కావాలంటే వాహనాలను అధిక వడ్డీకి తాకట్టు పెడితే డబ్బులు ఇచ్చే సౌకర్యం కలదు అని ఆ గ్రామస్తులు తెలిపారు. జూదారుల అవసరం నిమిత్తం డబ్బు అవసరం కాగా, వడ్డీ నిర్వాహకులచే రూ, 10,000 లుకు ఒక రోజుకు వడ్డీకి జూదార్లు రూ,1000లు వెయ్యి రూపాయలును చెల్లించాలి. ఇలా బైకులు ,స్మార్ట్ ఫోన్లు, బంగారు ఆభరణాలును నిర్వాహకులు కు తాకట్టు పెట్టి జూదాలను కొనసాగిస్తున్నారని ఆ గ్రామస్తులు విలేకరితో ఆవేదన వ్యక్తం చేశారు శు క్రవారం రాత్రి గ్రామంలో ఓ ద్విచక్ర వాహనం చోరీ కాగా ఈ ఘటనపై విలేకరులు గ్రామాన్ని శనివారం సందర్శించారు.తద్వారా జూదారులే ఈ గల్లంతయిన ద్విచక్ర వాహనాన్ని తస్కరించి ఉంటారని అనుమానం తమకు బలంగా ఉందని ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

తమ గ్రామంలో కొనసాగుతున్న పేకాట, బొమ్మ అసాంఘికకార్యకలాపాలనుఅరికట్టాలని పోలీసులను వారు కోరారు. మలయనూరు, తెనగల్లు,బెస్తర పల్లి, అప్పాజి పాళ్యం గ్రామలాలో పేకట కొనసాగుతోంది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు వెంటనే స్పందించి తమ గ్రామంలో జోరుగా కొనసాగుతున్న జూదాలను అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్న మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 9**

లక్కిరెడ్డిపల్లి మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం నాడు మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు విని అధికారులతో చర్చించి పరిష్కరించడం జరిగింది మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతుందని మన రాష్ట్ర రవాణా, యువజన & క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని రాయచోటి నియోజవర్గంలో ఇంతవరకు ఎప్పుడు జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో జరిగిందని ఇందుకు మన అందరం మండిపల్లి కుటుంబానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు, యోగాంజనేయులు రెడ్డి,గంట వెంకట కృష్ణయ్య, మల్లీ, బోనాల ధన,లక్కి రెడ్డిపల్లి ఓబులేసు, భాస్కర్, గురు స్వామి రమణ, కుర్ర సునీల్ సయ్యద్ మసూద్, డీలర్ అన్వర్, సహదేవ,కొలిమి పకీరయ్య, వెంకటరమణ, సయ్యద్ రిజ్వాన్, సునీల్, కిరణ్, ఓబులేసు, రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# కార్యకర్త కొడుకు పుట్టినరోజు వేడుకల్లో మాజీ హోం మంత్రి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 9**

ద్వారకాతిరుమల గ్రామంలో గురువారం తుమ్మల వారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెంబర్ గోపాలపురం ఇంచార్జ్ మాజీ హెూం మంత్రి తానేటి వనిత దగ్గరుండి కేక్ కటింగ్ చేసి బాబు ని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలోద్వారకాతిరుమల మండల అధ్యక్షులు ప్రతాప్ నేని వాసు, టౌన్ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, బొండాడ సాత్వికరావు, పోనమాల ఉమామహేశ్వరరావు, ఉక్కుర్తి వెంకటరావు , అంబటి చిన్న ,బొంతు సింహాచలం, మరియుపార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కమలాపురం ఎంపీడీవోలు బదిలీ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 9:**

ఒంటిమిట్ట, కమలాపురం ఎంపీడీవోలను జిల్లా పరిపాలన సదుపాయాలు బదిలీ చేస్తున్నట్లు జడ్పీ సీఈవో ఓబులమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. కమలాపురం ఎంపీడీవో గా పని చేస్తున్న షేక్ గౌస్ బాషాను ఒంటిమిట్టకు ఒంటిమిట్టలో పనిచేస్తున్న జె. సుజాతమ్మ కమలాపురానికి బదిలీ చేశారు

# లక్ష కోట్ల రూపాయల మద్యం స్కామ్ కి పాల్పడింది..

## మీరు కాదా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి : కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 9:**



కూటమి ప్రభుత్వం అక్రమ మద్యం తయారీ అమ్మకాల పై నువ్వు చేసిన వ్యాఖ్యలు సరి కాదు.. అక్రమంగా మద్యం తయారీ చేసింది ఎవరు .... నువ్వు కాదా.., అక్రమ మద్యాన్ని తరలించింది ఎవరు.., అక్రమ మద్యానికి 30,000 మందిని బానిసలుగా చేసి వారి మరణానికి కారణం అయింది ఎవరు.., మెక్ డొనాల్స్ కంపెనీ కి అక్రమ మద్యాన్ని తరలించింది ఎవరు.... నువ్వు కాదా.., కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అక్రమ మద్యానికి పాల్పడిన 7 గురు పై సిట్ వేసి అరెస్టు చేసి శిక్ష అర్హుల అయిన తరువాత సిట్ దర్యాప్తు లో ఉన్న వారి పేర్లు తీసివేసింది, తప్పించింది నువ్వు కాదా....

జగన్మోహన్ రెడ్డి అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు విమర్శించారు.

# ఎర్రచందనం ( ఎర్ర మిరపకాయ్) స్మగ్లర్ ఒకరు అరెస్ట్..!!

- అర్ఎస్ఏఎస్టీఎఫ్
- 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..!




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ,అక్టోబర్ 9 జన సముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట వద్ద 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ ఒక స్మగ్లరును అరెస్టు చేసింది. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ వినోద్ కుమార్ టీమ్ బుధవారం అన్నమయ్య జిల్లా పుల్లంపేట నుంచి కూంబింగ్ చేపట్టింది. అక్కడ ఏం.బావి పారెస్టు బీటు పరిధిలోని రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద ఒక వ్యక్తి కనిపించాడు. టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసి ఆ వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేయగా, వెంబడించి పట్టుకున్నారు. అతనిని విచారించగా పొదల్లో దాచిన ఎర్రచందనం దుంగలు కనిపించాయి. వాటిలో ఉపయోగించినవి 6 ఉండగా, మూడు కొత్తవి ఉన్నాయి. అతనిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఇతనిని అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తి గా గుర్తించారు. అతనిని డీఎస్పీ వీ. శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్ లు విచారించారు. సీ ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం హే నియం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 9:**

చిత్తూరు జిల్లా దేవలంపల్లి వైస్సార్ పార్టీ కి చెందిన సర్పంచ్ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం యావత్ దళితులను అవమానపరచడమే అని మాజీ ఎంపీటీసీ నరసింహులు, ఉప సర్పంచ్ నాగరాజు, టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రవిశంకర్, ఎస్. సి. సెల్ సభ్యుడు పెద్దసుబ్బయ్య, మండలటీడీపీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్ అన్నారు గురువారం జరిగిన సంఘటనకు నిరసనగా ఒంటిమిట్ట బస్టాండ్ వద్ద గల బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలతో అభిషేకం చేసి, పూలమాలలు వేసి, నిరసన వ్యక్తం చేశారు గఫార్ రహిమాన్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మరోసారి పునరవృతం కాకుండా చట్టం తీసుకొని రావాల్సిన అవసరం ఉందని, కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# అంగన్వాడి స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 9:**



నరవకాటిపల్లి, అరుంధతికాలనీ లోని అంగన్వాడీ స్కూల్ ను గురువారం ఎంపీడీఓ సుజాత గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లల హాజరు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ స్కూల్ టీచర్ వెంకటసుబ్బమ్మ ను స్కూల్ కు ఎంతమంది పిల్లలు హాజరుతున్నారు, పిల్లలకు భోజనం, పౌష్టిక ఆహారం సకాలంలో ఇస్తున్నారా, గర్భవతులకు రేషన్, గుడ్లు సకాలంలో ఇస్తున్నార అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్, ఆయా ఉన్నారు

# అధునాతన ఆపరేషన్ థియేటర్, లేజర్ కాస్మోటాలజీ సెంటర్ నూతన ప్రారంభోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యేలు చదలవాడ, జూలకంటి





**జనసముద్రం న్యూస్, అక్టోబర్ 9:**

పల్నాడు జిల్లా సత్తెనపల్లి రోడ్డు లో గల "నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" నందు అధునాతన ఆపరేషన్ థియేటర్ మరియు లేజర్ కాస్మోటాలజీ సెంటర్ నూతన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మరియు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన యూనిట్ ను ప్రారంభించారు. అలాగే హాస్పిటల్ డాక్టర్ నెల్లూరి రమేష్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతినెల తొమ్మిదో తేదీన గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాలు అందించిన శాశ్వతదాత సముద్రాల ప్రకాష్ (యుఎస్ ఏ) ధర్మపత్ని రేణుక

## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 9 బీ**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ మొత్తం 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగింది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజని, మద్దు హైమావతి,బొగ్గారపు పార్వతి, ఊటుకూరి వెంకాయమ్మ, బళ్లారి పార్వతి, గుండా మహేశ్వరి, ఊటుకూరు వాణి, ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి , హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ విధానం గురించి పదో వార్డు ప్రజలకు వివరణ




**జనసముద్రంన్యూస్,మాచర్ల, అక్టోబర్ 9**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు, మాచర్ల అభివృద్ధి ప్రదాత జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పదో వార్డు లో ఇటీవల కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ విధానం గురించి వార్డులోని ప్రజలకు గురువారం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు వార్డులోని టిడిపి మహిళా నాయకులు వేముల మంగమ్మ , చల్లా నాగమణి, 94వ బూత్ ఇంచార్జ్ గడ్డ అంజి, 11వ వార్డు కౌన్సిలర్, పూర్ణచంద్రరావు, వార్డు అధ్యక్షుడు, జంధ్యాల సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాషా తెలియజేశారు.



# బాత్రూంలో పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 9:-**

చిత్తూరు జిల్లాలోని చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ బుటకపల్లిలో గురువారం ఆడుకుంటూ బాత్రూంలో పడ్డ మూడవ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. చౌడేపల్లి ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు. బుటకపల్లిలో ఓ ఆలయం సమీపన ప్రత్యేక పూజలు జరుగుతుండగా విద్యార్థి ప్రదీప్(10) ఆడుకుంటూ గోడ ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడడంతో అప్పటికే పగిలి ఉన్న టైల్స్ కడుపులో గుచ్చుకుని పేగులు బయటకు వచ్చాయని తెలిపారు. బాధితుడిని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అక్కడ నుంచి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ చెప్పారు.

# మాజీముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి,అనకాపల్లి జిల్లా పర్యటన ఉత్సాహంగా పాల్గొన్నకొయ్యూరు మండల వై. సి. పి. పార్టీ నాయకులు




**జనసముద్రం న్యూస్,అక్టోబర్ తేది 9అల్లూరి జిల్లా కొయ్యూరు**

ముఖ్యమంత్రిగాఉన్నసమయంలో ఎన్నో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి వైద్య, విద్య, విషయంలో ఎన్నో వినూత్నమైన సేవలు ప్రజలకూ అందించిన మహా నాయకుడు, ప్రజాఅభిమాన,,నేత జగన్ పర్యటన ప్రతీ కార్యకర్తకు, ప్రజాప్రతినిధులకుసంతోషం నింపింది అందువలన నాయకుడుని చూడాలని ఎంతో చురుకుగా వెళ్లారు.పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, అభి మానులు రాబోయే రోజులు మంచి రోజులు వస్తాయి మా నాయకుడు జగనన్న రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రజలు కచ్చితంగా నిలబెడుతారు. అని ఆశభావం,పత్రిక ప్రకటన ద్వారా వ్యక్తపరచారు.

ఈ కార్యక్రమంలోవై సిపీపార్టీసీనియర్ నాయకులు జల్లి బాబులు, గంగాధర్, వనం బాబు నర్సింహమూర్తి, మండలముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీట్ల వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొమెర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 9 :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 8వవార్డ్ యూనిట్ ఇంచార్జ్ పీట్ల కిరణ్ కుమార్, వెంకటసాయి దుర్గా వారి కుమార్తె శ్రీవిజయవాణిపుష్పాలంకరణకార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు టిడిపి బూత్ ఇంఛార్జ్ లు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ హోం మంత్రి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమలగ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధాపడుతున్న ములకల పానకాల తండ్రి ని గురువారం మండలం మరియు గ్రామ నాయకులతో కలసి వారి గృహం వద్దకు వెళ్లి పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మాజీ హెూంశాఖ మంత్రి తానేటి వనిత కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల అధ్యక్షులు ప్రతాప్ నేని వాసు, టౌన్ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, బొండాడ సాత్వికరావు, పోనమాల ఉమామహేశ్వరరావు, ఉక్కుర్తి వెంకటరావు , అంబటి చిన్న ,బొంతు సింహాచలం, మరియుపార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతి సామ్రాట్ జగన్ రెడ్డికి , మంత్రి మండిపల్లి ని విమర్శించే నైతికత లేదు.

## రాష్ట్ర మాజీ డైరెక్టర్.. కొమరా వెంకట నరసయ్య.



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 9:**

జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన 3500 కోట్ల అవినీతి లిక్కర్ స్కామ్ లో అంతిమ లబ్ధిదారుడు జగన్ రెడ్డి ఏ అంటూ సిట్ కు ఆధారాలు లభ్యం కావడంతో తనని ఎక్కడ అరెస్ట్ ఖాయమనే భయంతో నకిలీ మద్యం సమస్య వైయస్సార్ పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందనీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ఆరోపించారు గురువారం ఒంటిమిట్ట హరిత హెూటల్ లో జరిగిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు. 11 సిబిఐ కేసుల్లో ఆరు ఈడు కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి గడిచిన 11 సంవత్సరాలుగా బెయిల్ పై ఉంటూ ముఖ్యమంత్రి పదవి కూడా వెలగపెట్టి 3500 కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్ లో అడ్డంగా చుట్టుకుని తను ఎక్కడ అరెస్ట్చేస్తారోఅనేభయంతో ఈరోజు నిజాయితీపరుడు మంచికి మారుపేరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ తన బ్లూ మీడియాలో బురదజల్లే ప్రయత్నం జగన్ రెడ్డి చేస్తున్నాడని వెంకట నరసయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 71 రోజుల తదనంతరం బెయిల్ పై మిధున్ రెడ్డి తణుకు కోర్టు క్లీన్ చిట్టి ఇచ్చినట్టుగా మాట్లాడుతున్నాడని, అంతిమ లబ్ధిదారుడిగా జగన్ రెడ్డి పాత్ర బహిర్గతం అవుతుందని అప్పుడు వీళ్లిద్దరూ రాజమండ్రి సెంట్రల్ జైలు లెక్కపెట్టక తప్పదని ఆయన జోస్యం చెప్పారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కుటుంబాలు గత ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో ల్యాండ్, సాండ్ మైన్ ,వైన్, కుంభకోణాలు చేసి అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలు బహిర్గతం చేయడంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారనే అక్కసుతో ఈరోజు మంత్రిపైది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మొలకలచెరువు మద్యం తయారీ కేంద్రం వైయస్సార్ పార్టీ నాయకుల పేరుతో ఉన్న ఆ విషయాన్ని బహిర్గతం చేయకుండా సంబంధంలేని మంత్రి మండిపల్లెపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న జై చంద్ర రెడ్డిని సురేంద్ర నాయుడుని తెలుగుదేశం పార్టీ సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. జైల్లో ఉన్న చెవిరెడ్డిని గాని బెయిల్ పైనున్న మిథున్ రెడ్డిని కానీ సస్పెండ్ చేసే దమ్ము ధైర్యం జగన్ రెడ్డి కుండా జగన్ రెడ్డి కుందా అంటూ ప్రశ్నించారు. తాము చేస్తున్న అక్రమాలకు అడ్డం వస్తున్నాడని, వెలికితీస్తున్నాడని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై తీవ్రమైన తప్పుడు ఆరోపణలతో చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఇది జగన్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిర్దర్శనమన్నారు. రాయలసీమలో తెలుగుదేశం పార్టీలో ఉన్న ఏ నాయకుడు అడ్డుపడినీ విధంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అడ్డుపడుతున్నాడని అతని అడ్డు తొలగించుకోవాలనే ఏకైక లక్ష్యంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ టార్గెట్గా నీచ రాజకీయాలను వైఎస్ఆర్ పార్టీ ప్రజలకు తీసుకెళ్తుంది అని ఆయన ధ్వజమెత్తడం జరిగింది.వేలకోట్ల కుంభకోణంలో ఇప్పటికే ఇరుక్కుని 17 కేసులు పెట్టించుకున్న జగన్ రెడ్డి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి ఏమాత్రం లేదని ఈ ఆరోపణ మరక మంత్రి మండిపల్లికి అంటుకోదని ఈ జగన్ రెడ్డి సత్యం గ్రహించాలని ఇకనైనా తప్పుడు ఆరోపణలుమానుకోవాలనిఆయన హితువు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో మామిళ్ళ ఈశ్వరయ్య, పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మోదుగుల నరసింహులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పామూరు సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో మాజీ నందిమండలం సుధాకర్ రాజు, మాజీ ఎంపిటిసి సుభాన్,సీనియర్నాయకులుమామిళ్ళ రామకృష్ణయ్య, రేవిళ్ళ బాలమున్నయ్య, పత్తి కృష్ణయ్య,యువ నాయకుడు వినోద్ రెడ్డి, కృష్ణారెడ్డి రఘునాథ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బిసి నాయకుడు మౌలాలి, నడింపల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలీవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటిపరీక్షలు:మొట్టడం రాజబాబు

**జనసముద్రం న్యూస్,అక్టోబర్ తేది 8**

అల్లూరి జిల్లా పాడేరు ఆలీవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు జరిపిస్తామని ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తెలిపారు. హైదరబాద్ కేంద్రంగా ఉన్న ఆలువ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఅల్లూరిసీతారామరాజుజిల్లా,పార్వతీపురం జిల్లాలతో పాటు పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కంటిలో వెలుగులు నింపడమే తమ సంస్థ ధ్యేయమని ఆలీవ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజిత్ జయంతి తెలిపారని,ప్రపంచంలో ఎప్పుడూ లేని విధంగా రానున్న మూడు సంవత్సరములలో ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు మరియు తూర్పు తీర మత్స్యకారులకు సుమారు పది లక్షల మందికి ఉచిత సమగ్ర కంటి పరీక్షలు జరిపి, కళ్ళజోళ్ళు అవసరమైన కాట్రాక్ట్ మరియు కార్నియా సర్జరీలు ఉచితంగా చేస్తామని మెరుగైన చూపుతో తమ పనులు చేసుకుంటూ గౌరవ జీవనం సాగించేందుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు.




ఈ ఆలోచన తో రూపుదిద్దు కున్న ప్రాజెక్ట్ అభిజిత్ అవైడబుల్ బ్లైండ్ నెస్స్ హాల్టింగ్ ఇనిషియేటివ్ జస్ట్ ఇన్ టైమ్ హర్నెన్ ను డిసెంబర్ లో మొదలు పెట్టుటకు నిర్ణయించామని, నియంత్రించ దగ్గ అందత్వంకుసకాలంలో చికిత్స అందిస్తే కంటిచూపు సంరక్షించవచ్చని మన దేశ స్థూల ఉత్పత్తి సుమారు ఐదున్నర శాతం దీనివల్ల మెరుగవుతుందని తెలిపారని,గవర్నమెంట్ అధికారులు, ఎన్జీవోలు వివిధప్రముఖ ఆసుపత్రులు,వాలంటీర్లు సహకారంతో రానున్న రోజుల్లో సుమారు పది లక్షల మందికి కంటి పరీక్షలు, ఏభై వేల మందికి ఉచిత సర్జరీలు మరియు మూడు లక్షల కళ్ళజోళ్ళు పంపిణీకి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారని,విలేజ్ మరియు గడప లెవెల్ ఐ స్క్రీనింగ్ రేషన్ కార్డు అండ్ ఆధార్ కార్డు మ్యాపింగ్ జరుపుతున్నామని దీనివల్ల ఏజెన్సీ ప్రజానీకం అందరికీ కంటి పరీక్షలు అందుతాయని, దీనికోసం వాలంటరీగా పని చేయుటకు చేయుటకు ఆలీవ్ ఫౌండేషన్. ఆర్గ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నామని ప్రాజెక్ట్ రీజనల్ కో ఆర్డినేటర్ నాగం వేణుగోపాల్ తెలిపారు.

# జిల్లాలో ఆర్టీసీ ఎండీ పర్యటన: జిల్లా ఎస్పీ మర్యాదపూర్వక భేటీ..!!



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి**
**అక్టోబర్ 9 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా మదనపల్లి లో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సీహెచ్. ద్వారకా తిరుమల రావు నేడు (గురువారం) అన్నమయ్య జిల్లాకు విచ్చేశారు. గతంలో డీజీపీగా విశేష సేవలందించిన ద్వారకా తిరుమల రావు, మదనపల్లి లోని వెన్నెల గార్డెన్ లో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, ప్రజారవాణా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై వారిరువురూ ఆత్మీయంగా చర్చించుకున్నారు.

జిల్లాలో బస్సు ప్రయాణికుల భద్రతను మరింత పెంచడం, ముఖ్యంగా బస్ స్టేషన్లలో భద్రతా చర్యలను పటిష్టం చేయడంపై చర్చించారు.

సీహెచ్. ద్వారకా తిరుమల రావు (ఆర్టీసీ ఎండీ) మాట్లాడుతూ..

ఆర్టీసీ ప్రయాణికులకు నిరంతరం సురక్షితమైన మరియు నమ్మకమైన సేవలను అందించడానికి కట్టుబడిఉంది.జిల్లాలోశాంతిభద్రతలనుకాపాడటంలో ఎస్పీ చూపుతున్న చొరవ అభినందనీయం. పోలీస్ శాఖ సహకారంతో బస్సులు, బస్ స్టేషన్లలో భద్రతను మరింత పెంచుతాం. ప్రజలు నిర్భయంగా ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలన్నారు.

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నత పోలీస్ అధికారిగా సేవలందించి, ప్రస్తుతం ఆర్టీసీకి సారథ్యం వహిస్తున్న ద్వారకా తిరుమల రావు అన్నమయ్య జిల్లాకు రావడం గౌరవంగా ఉంది. ప్రయాణికుల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యత. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల రక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని అందిస్తాం అన్నారు.

# ఆర్థిక సాయం అందించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలుపుల మండలం.జనసముద్రం. న్యూస్ అక్టోబర్ 9**

సంగటివారి పల్లి మాజీ ఎంపీటీసీ మల్లికార్జున కుమారుడు అనారోగ్యంతో మరణించినడం జరిగింది ఈ విషయం కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు కందికుంట వెంకట ప్రసాద్ గారికి తెలియజేయగా మండల కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో 20000 వేల రూపాయలు అందిచడం జరిగింది ఈ కార్యక్రమంలో కొవ్వూరు రాజారెడ్డి హాస్పిటల్ మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ భార్గవ్ రెడ్డి.క్లస్టర్ ఇంచార్జ్ నారాయణరెడ్డి యూనిట్ ఇంచార్జ్ రామాంజులు రఘునాథ్ రెడ్డి అమర్నాథ్ S భార్గవ నాయుడు కొత్తచెరువు చైర్మన్ కొవ్వూరు రాజారెడ్డి



బూత్ కన్వీనర్ డివి నారాయణ కుమార నాయడు రంగాని వెంకటరమణ అలీ. గుండువారి పల్లి మాజీ సర్పంచ్ రామ్మోహన్ యూనిట్ కన్వీనర్ ఆకుల



మహేష్ ఆదిల్ భాష బాలబయప్ప బయప్ప దిలీప్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది